అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 19, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :36 | పేజీలు :05

## పది పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్




వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

04

# హడావిడి అంతా తూచ్..!!

## క్వారీల్లో మొదలైన అక్రమ వసూళ్ల దందా





ఇసుక క్వారీల్లో రాష్ట్రస్థాయి అధికారుల ఆకస్మిక పర్యటన... క్వారీల్లో లోడింగ్ చార్జీలు బంద్... లోడింగ్ స్టాక్ దగ్గర అధికారుల పర్యవేక్షణ.. పాసింగ్ తోనే ఇసుక రవాణా.. అక్రమాలకు చెక్.. అంటూ గత కొన్ని రోజులుగా మీడియా కథనాల పేరుతో విన్న మనం మళ్ళీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఏర్పాటైనా ఇసుక క్వారీల్లో మళ్ళీ పాత రోజులు వచ్చాయి. నిబంధనల పేరుతో కఠినాత్మకంగా వ్యవహరించిన అధికారులు కాస్తా చల్లబడ్డారు. క్వారీల్లో హడావిడి అంతా తూచ్ అనేలా అక్రమ వసూళ్ల పర్వం మళ్ళీ రాజుకుంది..రోజు లక్షల్లో అక్రమ ఆదాయాన్ని కళ్ళారా చూసిన కాంట్రాక్టర్లు వేలల్లో వస్తున్న ఆదాయాన్ని చూసి బెంగపెట్టుకున్నారో ఏమో కానీ మళ్ళీ వారు అనుకున్నదే సాధించుకున్నారు. ఆయా క్వారీల్లో డైరెక్ట్ గా రూ. వెయ్యి వసూళ్లు చేస్తూ జేబులు నింపుకుంటున్నట్లుగా సమాచారం. జేసీబీ ఆపరేటర్ ఛార్జ్, ఇసుక ఎక్కువ ఉంటే తీయడానికి మరో జేసీబీ ఛార్జ్, పార్కింగ్ చార్జీల పేరుతో మొత్తంగా రూ. 2వేల పేరుతో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లుగా లారీ ఓనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు అంతా మా ఇష్టం అన్నట్లుగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని లారీ ఓనర్లు చెబుతున్నారు. అయితే పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు సైతం కాంట్రాక్టర్లకే వత్తాసు పలుకుతున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారు.

— అక్షరదర్బార్, కాటారం

- లోడింగ్ చార్జీల పేరుతో కాంట్రాక్టర్ల పునరావృతం
- ఉదాసీనతగా వ్యవహరిస్తున్న అధికారులు
- ప్రభుత్వ సంకల్పానికి తూట్లు

03



## యాదగిరి గుట్టలో మిస్ వరల్డ్ క్రిస్టినా..

సాంప్రదాయ చీరకట్టులో ప్రత్యేక పూజలు

05



## స్వాగతం సునీతా..

- భూమిపైకి చేరుకున్న నాసా వ్యోమగాములు
- బోయింగ్ స్టార్‌లైనర్‌లో ఐఎస్ఎస్‌కు సునీతా విలియమ్స్

05

# బడ్జెట్

## రూ.3,04,965 కోట్లు..

ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క బుధవారం శాసనసభలో రాష్ట్ర ఆర్థిక పద్దును ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్ల అంచనా వ్యయంతో తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టింది. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయంపై మాట్లాడారు. ఈసారి సంక్షేమ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. రాష్ట్రం అప్పులు రూ.5,04,814 కోట్లుగా ఉంది. శాసనసభలో మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం 1.43 గంటల పాటు సాగింది. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని, తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ప్రజలకు నిజాలు చెప్పకపోతే స్వార్థపరులు చెప్పేవే నిజమని అనుకుంటారని అభిప్రాయపడ్డారు. మార్పు తెచ్చేలా బాధ్యతాయుత పాలన అందిస్తామని తెలిపారు. –అక్షరదర్బార్, హైదరాబాద్

- 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క
- రైతు భరోసాకు రూ.18 వేల కోట్లు
- ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు

05



బుధవారం
19.03.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




# హడావిడి అంతా తూచ్..!

- క్వారీల్లో మొదలైన అక్రమ వసూళ్ల దందా
- లోడింగ్ చార్జీల పేరుతో కాంట్రాక్టర్ల పునరావతారం
- ఉదాసీనతగా వ్యవహరిస్తున్న అధికారులు
- ప్రభుత్వ సంకల్పానికి తూట్లు

అక్షరదర్బార్, కాటారం: ఇసుక క్వారీల్లో రాష్ట్రస్థాయి అధికారుల ఆకస్మిక పర్యటన... క్వారీల్లో లోడింగ్ చార్జీలు బంద్... లోడింగ్ స్టాక్ దగ్గర అధికారుల పర్యవేక్షణ.. పాసింగ్ తోనే ఇసుక రవాణా.. అక్రమాలకు చెక్.. అంటూ గత కొన్ని రోజులుగా మీడియా కథనాల పేరుతో విన్న మనం మళ్ళీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఏర్పాటైనా ఇసుక క్వారీల్లో మళ్ళీ పాత రోజులు వచ్చాయి. నిబంధనల పేరుతో కఠినాత్మకంగా వ్యహరించిన అధికారులు కాస్తా చల్లబడ్డారు. క్వారీల్లో హడావిడి అంతా తూచ్ అనేలా అక్రమ వసూళ్ల పర్వం మళ్ళీ రాజుకుంది..రోజూ లక్షల్లో అక్రమ ఆదాయాన్ని కళ్ళారా చూసిన కాంట్రాక్టర్లు వేలల్లో వస్తున్న ఆదాయాన్ని చూసి బెంగపెట్టుకున్నారో ఏమో కానీ మళ్ళీ వారు అనుకున్నదే సాధించుకున్నారు. ఆయా క్వారీల్లో డైరెక్ట్ గా రూ. వెయ్యి వసూళ్లు చేస్తూ జేబులు నింపుకుంటున్నట్లుగా సమాచారం. జేసీబీ ఆపరేటర్ ఛార్జ్, ఇసుక ఎక్కువ ఉంటే తీయడానికి మరో జెసిబి ఛార్జ్, పార్కింగ్ చార్జీల పేరుతో మొత్తంగా రూ. 2వేల పేరుతో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లుగా లారీ ఓనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వం క్వారీల్లో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్తున్నా ఇక్కడ మాత్రం కాంట్రాక్టర్లు అంతా మా ఇష్టం అన్నట్లుగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని లారీ ఓనర్లు చెబుతున్నారు. అయితే పట్టించుకోవాల్సిన సంబంధిత అధికారులు సైతం కాంట్రాక్టర్లకే వత్తాసు పలుకుతున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారు.

**- కాంట్రాక్టర్ల పునరావతారం**

గత కొన్ని రోజులుగా నిబంధనలు మేరకే నడుచుకున్న కాంట్రాక్టర్లు మళ్లీ పునరావతారమెత్తారు. ఒక్కో క్వారీ కాంట్రాక్టర్ తనకు నచ్చినట్లుగా దర్జాగా ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ముందుకు సాగుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో క్వారీల్లో ఓ ఫిక్స్ డ్ రేట్లు ఫిక్స్ చేసిన కాంట్రాక్టర్లుతమకు డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో లోడింగ్ చేయమంటూ జులూం ప్రదర్శిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. ఇదివరకే కొన్ని క్వారీలో ఫిక్స్ు రేట్లు ఫిక్స్ చేసి దందా నడిపిస్తుండగా మిగతా క్వారీల కాంట్రాక్టర్లు సైతం అదే బాటలో నడిచేందుకు సమాయత్తమవుతున్నట్లుగా వినిపిస్తోంది. కాగా ఈమధ్య కాలంలో ఇసుకకు రేటు ఉండడం, ప్రశ్నిస్తే మరింత ఆలస్యం అవుతుందనుకుంటున్న ఇసుక లారీ డ్రైవర్లు వారు అడిగినంత ఇచ్చుకొని లోడింగ్ చేసుకుంటూ వెళ్ళిపోతున్నారు.

**- ఉదాసీనతగా వ్యవహరిస్తున్న అధికారులు..!**

ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా క్వారీల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తనిఖీలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు కాస్తా ఉదాసీనతగా వ్యవహరిస్తున్నట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. క్వారీల్లో నిబంధనలు కఠినతరంగా ఉండేలా వ్యవహరించిన రాష్ట్రస్థాయి అధికారులు సంబంధిత అధికారులపై బదిలీల పేరుతో వేటు వేస్తూ ముందుసాగిన విషయం విధితమే.ఈ క్రమంలో ఇప్పటికే ఇద్దరు సంబంధిత అధికారులను బదిలీ చేసినప్పటికీ ప్రస్తుతం క్వారీల్లో జరుగుతున్న తీరు ఏమాత్రం మారడం లేదన్నట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా తనిఖీలు చేయడం దేవుడెరుగు కానీ కనీసం ఫిర్యాదు చేద్దామంటే పట్టించుకునే సంబంధిత నాథుడే కరువయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు.

# బడా జూటా బడ్జెట్

- అన్నీ.. అబద్ధాలు, అసత్యాలే
- అందాల పోటీలకు రూ.250 కోట్లా?
- మాజీ మంత్రి హరీశ్ రావు

అక్షర దర్బార్, హైదరాబాద్: భట్టి విక్రమార్క ప్రవేశపెట్టింది.. బడా జూటా బడ్జెట్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం రాజకీయ స్పీచ్‌లా ఉన్నదని, ఇందులో పచ్చి అబద్ధాలు, అసత్యాలే ఉన్నాయన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం మహిళలందర్నీ మోసం చేసిందని ఆరోపించారు. స్కూల్ విద్యార్థుల డ్రెస్ కుట్టు చార్జీలు రూ.75 ఇస్తున్నామని చెబుతున్నారని, గత బడ్జెట్‌లోనూ ఇదే చెప్పారని, ఇప్పుడు దాన్ని మక్కీకి మక్కీ కాపీ కొట్టారని తెలిపారు. వాస్తవంగా ప్రభుత్వం కుట్టుకు ఇస్తున్నది రూ.50 మాత్రమే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని బడ్జెట్‌లో చెప్పారని, బీఆర్‌ఎస్ 6,4700 వేల రేషన్ కార్డులు ఇచ్చిందని, దీనిపై దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ చేశారు. మహిళలకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని చెప్పలేదు గానీ.. అందాల పోటీలకు రూ.250 కోట్లు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. చేయూత కింద రూ.4,000 పింఛన్‌కు అతీ గతీ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. గత బడ్జెట్‌లో ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు ఆరు పెండింగ్ పూర్తి అన్నారని, ఈ ఏడాది పన్నెండు పూర్తి చేస్తామని ప్రకటించారని, మరి ఒక్క ప్రాజెక్టును సైతం పూర్తి చేయలేదన్నారు.

# రేవంత్ అసమర్థ పాలనకు నిదర్శనం బడ్జెట్

- ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర
- మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత



అక్షర దర్బార్, కాటారం: ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికే బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటని మంథని నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కేదారి గీత విమర్శించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 500 రోజులైనా అమలు చేయలేకపోయారని మండిపడ్డారు. యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. రూ.2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన చేయాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు.



మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# భూపాలపల్లి రహదారి కోసం అటవీ శాఖకు నగదు చెల్లింపు

అక్షర దర్బార్ మల్హర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రమైన భూపాలపల్లి నుండి పెద్దపల్లి జిల్లా ఖమ్మం పల్లి వరకు 33.70 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న డబల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా అటవీ శాఖ అనుమతి కోసం టోకెన్ అమౌంట్ నాలుగు కోట్ల 67 లక్షల 75,250 రూపాయల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించింది. దీంతో భూపాలపల్లి రహదారికి అది పెద్ద అడ్డంకిగా మారిన అటవీ అనుమతుల సమస్య తీరినట్లు అయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో విడుదల చేసి వారం రోజులు గడవకముందే ఫండ్స్ విడుదల చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే చేతల ప్రభుత్వం అని నిరోపితమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కేసరపు చంద్రయ్య, సొసైటీ డైరెక్టర్ ఒన్న తిరుపతిరావు, మాజీ ఎంపిటిసి సభ్యుడు తిరి సమ్మయ్య గౌడ్, నాయకులు బొబ్బిలి రాజు, పేరాల వెంకటేశ్వరరావు ఇందారపు చంద్రయ్య, పేరాల మురళీధర్ రావు ఇందారపు ప్రభాకర్, ఇందారపు రాజసమయ్య, పుప్పాల రాజు, కటకం మధుసూదన్, రావుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి

- న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యుడు బాలరాజు డిమాండ్



అక్షరదర్బార్, వరంగల్: మహారాష్ట్రలోని నాగపూర్ నుంచి తెలంగాణ రాష్ట్రం మీదుగా ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ వరకు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం వల్ల రైతులు తమ భూములను కోల్పోతున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం1956 భూ సేకరణ చట్టం ద్వారా రైతుల నుంచి భూసేకరణ చేపట్టిందని, దీనివల్ల రైతులకు భారీ నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇటీవల మామునూరు విమానాశ్రయం పునర్నిర్మాణం కోసం బాధిత రైతులకు వరంగల్ ఆర్డీవో 2013 భూ సేకరణ చట్టం ద్వారా భూమి సేకరిస్తామని నోటీసులు ఇచ్చారని ఆయన తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం, మామునూరు విమానాశ్రయ నిర్మాణం రెండు కూడా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే నిర్మాణం జరుగుతున్నందున గ్రీన్ ఫీల్డ్ రోడ్డు బాధిత రైతులు ఏం పాపం చేశారని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. ఇటీవల జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణకు పాల్పడుతున్నదని, నర్సంపేట ఆర్డీఓ ఆధ్వర్యంలో నెక్కొండ మండలం గోపనపల్లిలో రైతుల పంటలు నాశనం చేసి భూమిని స్వాధీనం చేసుకున్న ఘటనే ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన చట్టం ద్వారా కాకుండా 2013 భూ సేకరణ చట్టం ద్వారా భూమిని సేకరించి గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు.

## రాజీవ్ యువ వికాస్ ను సద్వినియోగం చేసుకోవాలి



అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని నిరుద్యోగ యువత యువ రాజీవ్ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ అన్నారు. బుధవారం దుగ్గొండి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో రవివర్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రూ. 6 కోట్లతో రాజీవ్ యువ వికాస పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం హర్షనీయమని వెల్లడించారు. ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఒక్కొక్కరికి రూ. 3 లక్షల స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు.



## పోరాట విప్లవ ధ్రువతార మల్లు స్వరాజ్యం

### ఐద్వా మండల కార్యదర్శి బొల్లం మమత

అక్షర దర్బార్,తొర్రూరు : పోరాట విప్లవ ధృవతార కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత అన్నారు. ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం తృతీయ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ... మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తితో నేడు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళలందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో రాజమ్మ, రమ, ఎల్లమ్మ, వీరమ్మ, సునీత, స్వరూప, రిత్విక, అఖిల మంగమ్మ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి చేయూత

అక్షర దర్బార్, తొర్రూరు : పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ యాకూబ్ ఇటీవల మరణించడంతో, వారి కుటుంబానికి పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ 50 కేజీల బియ్యంతో పాటు రూ.2500 రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో అవుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి, గ్రామ కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి, బెల్లంకొండ బిక్షపతి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఒలిమియా, సత్తార్, యాకూబ్, షరీఫ్, రజక సంఘం అధ్యక్షుడు సత్తయ్య తదితరులు ఉన్నారు.





నడికూడ, నెక్కొండ మండల కేంద్రాల్లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంపై ప్రజల హర్షం
- కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి సంబరాలు

అక్షర దర్బార్, పరకాల : ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

### నడికూడలో..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపచేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో



మాట్లాడుతున్న సోదా రామక్రిష్ణ

మండల ప్రధాన కార్యద ర్శి మల్హల్ రావు, మాజీ ఎంపిటిసి పర్నం మల్లారెడ్డి పాల్గొన్నారు.

### నెక్కొండలో..

అక్షర దర్బార్, నెక్కొండ : ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ శాసన సభ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకి నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన సందర్భంగా నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ఆమోదం తెలిపేలా తెలంగాణ బీజేపీ ఎంపీలందరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,నెక్కొండ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి భాను ప్రకాష్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్,కొత్తపెల్లి రత్నం, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాదటి శ్రీనివాస్,మైనార్టీ నాయకులు మహ్మద్ అన్వర్, మహ్మద్ షబ్బీర్, వనం యాకంతం,దూదిమెట్ల కొమురయ్య, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు,గై లక్ష్మణ్, రామారాపు రాము,గణేష్,ఉసిల్లపాటి రాజు, బోద ప్రవీణ్ కుమార్,సురేష్,మహ్మద్ అఫ్జల్,కొమ్ము దయాకర్,కొమ్ము కార్తిక్, బొల్ల శివకుమార్, మధార్, ఇడెంపాక అన్వేష్, ఉప్పల లక్ష్మణ్, శ్రీనివాస్, ఉడుగుల అశోక్, మచ్చ వీరన్న, మోటం కిట్టు, కొత్తకొండ గణేష్, నేతుల సారంగం, మహ్మద్ పాషా, సంపత్, రమేష్, కాకర్ల దర్గయ్య గౌడ్, తాల్లపెల్లి చెన్నకేశవులు గౌడ్, దుడిమెట్ల రాజు, వంగల బాబు, రావుల రాజు గౌడ్, శరత్ పాల్గొన్నారు.




సునీతా విలియమ్స్ కు స్వాగతం తెలుపుతున్న నాచినపల్లి పాఠశాల విద్యార్థులు

## సునీత విలియమ్స్‌కు నాచినపల్లి విద్యార్థుల ఘన స్వాగతం

అక్షర దర్బార్, దుగ్గొండి : అంతరిక్ష కేంద్రం నుంచి భారతీయ సంతతి నాసా వ్యోమగామి సునీత విలియమ్స్ తిరిగి క్షేమంగా భూమిపైకి చేరిన సందర్భంగా మండలంలోని నాచినపల్లి పాఠశాల ఉపాధ్యాయులు, కల్పనా చావ్లా సైన్స్ క్లబ్ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా హెచ్ఎం జ్యోతి లక్ష్మీ మాట్లాడుతూ ఒక మహిళగా తొమ్మిది నెలలు ధైర్యంగా అంతరిక్షంలో ఆందోళనకు గురికాకుండా గడిపిన ఆమె సాహసం నేటి బాలికలు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీనివాస్ ,గీత, శ్రీనివాస్ సుమలత, సుధీర్ కుమార్ ,మాధవరావు, కమలాదేవి, వెంకన్న, ప్రదీప్ పాల్గొన్నారు.

## ఘనంగా సెల్ఫ్ గవర్నమెంట్ డే

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదులలో విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా ముష్కే గగన్ వాల్మీకి, ఉపాధ్యాయులుగా సురుగుల నవ్య శ్రీ, శనిగరం చరణ్, కట్ల హిమాన్షు రెడ్డి, మామిడాల విశ్వతేజ రెడ్డి, దుబ్బాకుల వశిష్ట భార్గవ, తోకల నవనీత్ రెడ్డి, గోగుల జస్వంత్ రెడ్డి, కందికట్ల హర్షిత్,సోలంకి జస్మిత, గరిడే శ్రీనిత, తాళ్లపల్లి శ్రీనిధి,పూసాల అభిజ్ఞ,తాళ్లపల్లి శరణ్య, వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, మేకల సత్యపాల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మి , నందిపాటి సంధ్య, ఐఆర్పి రమేష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తోటి విద్యార్థిని

బుధవారం
19.03.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

## రేపు మామిడి పండ్ల మార్కెట్ ప్రారంభం

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ ఏనుమాములలోని ముసలమ్మకుంట వద్ద గురువారం మామిడిపండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, స్టేషన్ గణపురం, పరకాల ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య, బండా ప్రకాష్, తీన్మార్ మల్లన్న, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కార్పొరేటర్లు తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## వ్యవసాయ, సంక్షేమ రంగాలను విస్మరించిన ప్రభుత్వం

### బీఆర్ఎస్ నేత మంగళపల్లి శ్రీనివాస్



అక్షర దర్బార్,తొర్రూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ నేత, తొర్రూరు మండల మాజీ జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మహిళలు, నిరుద్యోగ యువత కోసం తగిన విధంగా నిధులు కేటాయించలేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ, సంక్షేమ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండానే, కొత్త బడ్జెట్‌లో ఆశాజనకమైన కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, వృత్తి నైపుణ్య అభివృద్ధి కోసం సరైన నిధులు కేటాయించలేదని, కుల వృత్తులపై ఆధారపడిన దళితులు, గొల్ల కురుమలు, ముదిరాజులు, గంగపుత్రులు, గౌడ కార్మికులు, చేనేత వృత్తిదారులు, బీడీ కార్మికులకు బడ్జెట్‌లో అన్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చిన్న, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. పేదల కోసం కేవలం పత్రాలపై మాత్రమే ప్రణాళికలు కనిపిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నూతన ఓటర్ల నమోదుకు సహకరించాలి

- వరంగల్ తూర్పు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకడే
- వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి అశ్వని తానాజీ

అక్షరదర్బార్, వరంగల్: నూతన ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ తూర్పు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మర్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరోల్స్ లో భాగంగా నూతన ఓటర్ల నమోదు కు ఫారం-6, 7, 8 నమోదు గురించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, రివిజన్ షెడ్యూల్ లో భాగంగా ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఓటరు నమోదు గురించి సమూలంగా ఆర్ ఓ వివరించారు. ఈసీ రేషియో, జనరల్ రేషియో యువ ఓటర్ల నమోదుకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఓట్ల నమోదు తొలగింపు, మార్పులు చేర్పుల గురించి శ్రద్ధ వహించి ఓటరు నమోదు శాతం పెంపునకు సహకరించాలని ఈ సందర్భంగా ఆర్ ఓ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, కుసుమ శ్యామ్ సుందర్ (టిడిపి), హరి శంకర్ (బిజెపి), రజనీకాంత్ (వైఎస్ ఆర్ సిపి), ఏండి హెబ్బుల్ల (ఏంఐఎం), కాంగ్రెస్, బీఎస్ పి పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో పీఎంశ్రీ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పాఠశాల మొదటి అంతస్తులో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంటును పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల మొదటి అంతస్తులో కిటికీ డోర్స్, గ్రిల్స్ తలుపులు ఏర్పాటు చేయాలని కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు.. పీఎంశ్రీ పథకం ద్వారా పాఠశాలలో కొనసాగుతున్న పనులలో వేగం పెంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడిఓ శ్యాం సుందర్,పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరకాల పీఎస్ లో ఈస్ట్ జోన్ డీసీపీ తనిఖీ



అక్షర దర్బార్, పరకాల : పరకాల పోలీస్ స్టేషన్ ను ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంఖ్వర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నేర వివరాలతో పాటు వివాదాస్పద గ్రామాలపై సీఐ క్రాంతి కుమార్ ఆరా తీశారు. ఆయన వెంట పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఎస్ఐలు రమేష్ , శివ కృష్ణ ఉన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

అక్షర దర్బార్, రేగొండ: వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని రైతు వేదికలో 38 మంది లబ్ధిదారులకు రూ.12,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తు శుద్ధితో ఉందని అలాగే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అన్ని రకాల సదుపాయాలతో 100 పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దామని నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,రేగొండ ఎమ్మార్వో శ్వేత రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,జిల్లా నాయకులు మేకల భిక్షపతి,పున్నం రవి, బుగులోని జాతర చైర్మన్ రోంటాల వెంకటస్వామి,పల్నాటి శ్రీను,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రం వద్ద మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు సెక్షన్ 163 బీఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

బుధవారం
19.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

# నూతన ఓటర్ల నమోదుకు సహకరించాలి

- వరంగల్ తూర్పు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకడే
- వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

అక్షరదర్బార్, వరంగల్: నూతన ఓటర్ల నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలని వరంగల్ తూర్పు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మర్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరోల్స్ లో భాగంగా నూతన ఓటర్ల నమోదు కు ఫారం-6, 7, 8 నమోదు గురించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, రివిజన్ షెడ్యూల్ లో భాగంగా ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఓటరు నమోదు గురించి సమూలంగా ఆర్ ఓ వివరించారు. ఈసీ రేషియో, జనరల్ రేషియో యువ ఓటర్ల నమోదుకు తగు చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఓట్ల నమోదు తొలగింపు, మార్పులు చేర్పుల గురించి శ్రద్ధ వహించి ఓటరు నమోదు శాతం పెంపునకు సహకరించాలని ఈ సందర్భంగా ఆర్ ఓ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, కుసుమ శ్యామ్ సుందర్ (టిడిపి), హరి శంకర్ (బిజెపి), రజనీకాంత్ (వైఎస్ ఆర్ సిపి), ఎండి హెబ్బుల్ల (ఏంఐఎం), కాంగ్రెస్, బీఎస్ పి పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి అశ్వని తానాజీ

## రేపు మామిడి పండ్ల మార్కెట్ ప్రారంభం

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ ఏనుమాములలోని ముసలమ్మకుంట వద్ద గురువారం మామిడిపండ్ల మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘణపురం, పరకాల ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య, బండా ప్రకాష్, తీన్మార్ మల్లన్న, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కార్పొరేటర్లు తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## వ్యవసాయ, సంక్షేమ రంగాలను విస్మరించిన ప్రభుత్వం

**బీఆర్ఎస్ నేత మంగళపల్లి శ్రీనివాస్**



అక్షర దర్బార్,తొర్రూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ నేత, తొర్రూరు మండల మాజీ జడ్పీటిసి మంగళపల్లి శ్రీనివాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మహిళలు, నిరుద్యోగ యువత కోసం తగిన విధంగా నిధులు కేటాయించలేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ, సంక్షేమ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండానే, కొత్త బడ్జెట్‌లో ఆశాజనకమైన కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, వృత్తి నైపుణ్య అభివృద్ధి కోసం సరైన నిధులు కేటాయించలేదని, కుల వృత్తులపై ఆధారపడిన దళితులు, గొల్ల కురుమలు, ముదిరాజులు, గంగపుత్రులు, గౌడ కార్మికులు, చేనేత వృత్తిదారులు, బీడీ కార్మికులకు బడ్జెట్‌లో అన్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చిన్న, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. పేదల కోసం కేవలం పత్రాలపై మాత్రమే ప్రణాళికలు కనిపిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో పీఎంశ్రీ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. పాఠశాల మొదటి అంతస్తులో నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంటును పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల మొదటి అంతస్తులో కిటికీ డోర్స్, గ్రిల్స్ తలుపులు ఏర్పాటు చేయాలని కోరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు.. పీఎంశ్రీ పథకం ద్వారా పాఠశాలలో కొనసాగుతున్న పనులలో వేగం పెంచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్లను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు, తహసీల్దార్ రవి కుమార్, ఎంపీడీఓ శ్యాం సుందర్,పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరకాల పీఎస్ లో ఈస్ట్ జోన్ డీసీపీ తనిఖీ

అక్షర దర్బార్, పరకాల : పరకాల పోలీస్ స్టేషన్ ను ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ శంఖ్వార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నేర వివరాలతో పాటు వివాదాస్పద గ్రామాలపై సీఐ క్రాంతి కుమార్ ఆరా తీశారు. ఆయన వెంట పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఎస్ఐలు రమేష్ , శివ కృష్ణ ఉన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

అక్షర దర్బార్, రేగొండ: వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని రైతు వేదికలో 38 మంది లబ్ధిదారులకు రూ.12,50,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తు శుద్ధితో ఉందని అలాగే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అన్ని రకాల సదుపాయాలతో 100 పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దామని నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,రేగొండ ఎమ్మార్వో శ్వేత రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,జిల్లా నాయకులు మేకల భిక్షపతి,పున్నం రవి, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి,పల్నాటి శ్రీను,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### పది పరీక్ష కేంద్రాల వద్ద

# 163 సెక్షన్ అమలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రం వద్ద మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు సెక్షన్ 163 బీఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజెలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

